# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

## తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 209 పేజీలు - 6 శుక్రవారం 21 జూన్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## తెలంగాణ స్వాప్నికుడు జయశంకర్

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 20 :** తెలంగాణ ప్రజల గుండెల్లో ప్రొఫెసర్ జయశంకర్ నిలిచిపోయారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఈరోజు నివాళులర్పించారు. మాట్లా డుతూ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహాను భావుడు జయ శంకర్ అన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయా న్ని ప్రజలకు వివరించి జాగృతం చేశారని పేర్కొన్నారు. తుది శ్వాసవరకు జయశంకర్ తెలంగాణ ఏర్పాటు కోసం పరితపించారన్నారు.



# పీసీసీ పీఠంపై ఆశలు

● పదవి కోసం పోటాపోటీ..



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 20 :** లోక్‌సభ ఎన్నికల తర్వాత పీసీసీ చీఫ్ మార్పు ఉంటుందన్న చర్చ జరిగింది. కానీ, దీనిపై కాంగ్రెస్ అధిష్టానం జాప్యం చేస్తోంది. పీసీసీ అధ్యక్షుడుగా ఉన్న సీఎం పదవీ కాలం ఈ నెల 27వ తేదీతో ముగియనుంది. కాబట్టి ఈ నెలలోనే అధ్యక్షుడి మార్పు ఉంటుందని ఆ పార్టీ నాయకులు గట్టిగా నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడి ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనవైపు పూర్తి స్థాయిలో దృష్టి సారించాలంటే పార్టీ పీఠం నుంచి ఆయన్ని వైదొలగాలనే వాదన కూడా వినిపిస్తోంది.

**ఎందరో ఆశవాహులు..**

పీసీసీ పీఠంపై చాలామంది ఆశలు పెట్టుకున్నారు. కొంత మంది పేర్లు బయటికి వినిపిస్తున్నప్పటికి.. మరికొందరు రహస్యంగా ఢిల్లీలో కూర్చొని తమ యత్నాలు కొనసాగిస్తున్నారు. పీసీసీ రేసులో మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మహేష్‌కుమార్ గౌడ్, మధు యాష్కీ, రాజగోపాల్ రెడ్డి తదితరులున్నారు. ఇప్పటికే వీరంతా ఢిల్లీ పెద్దలను కలసి తమ ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టు తెలుస్తోంది. ఇక.. సీనియర్ నాయకుడు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న జగ్గారెడ్డి అనుభవ రీత్యా తనకు ఇవ్వాలని గట్టిగా పట్టుబట్టినట్టు తెలుస్తోంది.

**రేవంత్ అనుకూల వ్యక్తికే..**

కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనుకూల వ్యక్తికే పీసీసీ పదవి వరించే అవకాశం ఉంటుందని చాలామంది భావిస్తున్నారు. తెలంగాణ ఏర్పాటు అయి పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చన కాంగ్రెస్‌లో కుమ్ములాటలు లేకుండా పార్టీ అధిష్టానం జాగ్రత్తలు తీసుకుంటోంది. ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు సమన్వయంతో పనిచేసేలా, అలాంటి వ్యక్తిని నియమించాలని పార్టీ పెద్దలు భావిస్తున్నారని సమాచారం అందుతోంది.

**ఈ నెలలోనే మార్పు ఉండోచ్చు**

పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి పదవీ కాలం ఈ నెల 27న ముగియనుంది. అక్టోబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. ఈ నేపథ్యంలో గ్రామీణ స్థాయిలో పార్టీ పటిష్ట పెరగాలంటే పీసీసీకి కొత్త చీఫ్ రావాల్సిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉంటే ద్వితీయ శ్రేణి నాయకులు తరచూ కలిసే అవకాశం ఉండదు. దీనివల్ల పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉంటుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు స్థానిక సంస్థల ఎన్నికలకు ఆరు నెలలు ముందు నుంచే దిగువ శ్రేణి నాయకులతో గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ పటిష్టం చేయాల్సి ఉంటుంది. కనీసం నాలుగు నెలలు ముందు అయినా పార్టీ పీఠం మార్పు ఉంటుందని పలువురు కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

## సింగరేణిని కాపాడుకుంటాం

**- ప్రధానిని కలసి మాట్లాడతాం: ఉప ముఖ్యమంత్రి భట్టి**



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 20:** సింగరేణిని కాపాడు కోవడానికి అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలుస్తామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. శ్రావణపల్లి బొగ్గు గనులను కేంద్రం వేలం వేస్తోందని ఈ విషయమై కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలుస్తామన్నారు. ఖమ్మంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణి, బొగ్గు గనులపై బీఆర్ఎస్ నేతల తీరు దొంగే దొంగ అని అరిచినట్లుగా ఉందన్నారు. గనుల వేలం సమయంలో బీఆర్ఎస్, బీజేపీ నేతల వ్యాఖ్యలు రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నాయని మండిపడ్డారు.ఉద్యోగుల మనుగడ కొనసాగాలన్నా కేంద్రం నిర్వహించే గనుల వేలంలో సింగరేణి యాజమాన్యం తప్పనిసరిగా కొత్త బొగ్గు గనులను సొంతం చేసుకోవాల్సిందేనని అన్నారు.గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న కోల్ బ్లాక్స్ అన్నింటిని కూడా ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఇస్తే బాగుండేది అన్నారు.కానీ, 2015 సంవత్సరంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మైన్స్ అండ్ మినరల్స్ డెవెలప్‌మెండ్ రెగ్యూలేషన్ యాక్ట్-1957 యాక్ట్‌లో సవరణ తీసుకొచ్చి దేశంలో ఉన్న బొగ్గు గనులను అన్నింటిని ప్రభుత్వ రంగ సంస్థకు నేరుగా ఇవ్వకుండా.. వేలంపాట ద్వారా ప్రైవేటు రంగ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్ర చేసిందన్నారు. మైన్స్ అండ్ మినరల్స్ డెవెలప్‌మెండ్ రెగ్యూలేషన్ యాక్ట్-1957 యాక్ట్‌లో వివరాలు 2లో

## ఆర్థిక వేత్తలతో నిర్మలా సీతారామన్ సంప్రదింపులు




**తొలి అక్షరం/ఢిల్లీ,జూన్ 20:** 2004-25 ఆర్థిక సంవత్సరానికి సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ఢిల్లీలో ఆర్థిక వేత్తలతో సంప్రదింపులు జరిపారు.బడ్జెట్ కసరత్తులో భాగంగా ఆర్థిక వేత్తలతో జరిగిన భేటీకి అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ సమావేశానికకి ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్థిక కార్యదర్శి, ఆర్థిక వ్యవహారాలు, రెవెన్యూ, ఆర్థిక సేవలు, కార్పొరేట్ వ్యవహారాల కార్యదర్శులు, భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారులు కూడా హాజరయ్యారని మంత్రిత్వ శాఖ పేర్కొంది.ఇక రానున్న బడ్జెట్ లో ఎకానమీలో ఉత్తేజం పెంచేందుకు, మధ్యతరగతికి ఊరట ఇచ్చేలా పన్ను స్లాబ్ ను సవరించవచ్చని భావిస్తున్నారు. వ్యవసాయం, నీటి పారుదల, మౌలిక వసతుల రంగాలకు సంబంధించి పలు ప్రోత్సాహక చర్యలు చేపట్టవచ్చని చెబుతున్నారు. కాగా, వచ్చే నెలలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన గ్రూప్ - 1 అభ్యర్థులు..





## పురాతన శిధిలాల నుంచి పునరుజ్జీవించింది: మోడీ

- వారసత్వానికి, సంస్కృతికి చిహ్నాం నలంద
- అగ్ని కీలల్లో పుస్తకాలు కాలిపోవచ్చు కాని జ్ఞానం కాదు
- 2016లో ఐక్యరాజ్యసమితి వారసత్వ సంపదగా గుర్తించబడినది

**తొలి అక్షరం/పట్నా, జూన్ 20 :** బిహార్ లోని రాజ్ గర్ లో బుధవారం నలంద విశ్వవిద్యాలయం కొత్త క్యాంపస్ ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర వి.అర్లేకర్, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ నలంద విశ్వవిద్యాలయం భారతదేశ వారసత్వానికి, సంస్కృతికి చిహ్నాం అని పేర్కొన్నారు. పురాతన శిథిలాల నుంచి ఇది పునరుజ్జీవించిందని కొనియాడారు. ఈ కొత్త క్యాంపస్ భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తోందన్నారు. అగ్ని కీలల్లో పుస్తకాలు కాలిపోవచ్చు కాని జ్ఞానం కాదని వివరించారు.ఐదో శతాబ్దంలో స్థాపించిన పురాతన నలంద విశ్వవిద్యాలయానికి అప్పట్లో ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుకొనేవారు. ప్రపంచంలో ప్రతీచోట ఇక్కడ విద్యనేర్చుకున్న వ్యక్తుల మూలాలు ఉన్నాయి. చరిత్ర పుటల్లో చెరగని ముద్ర నలంద విశ్వ విద్యాలయంది అని కొనియాడారు. నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం. నలంద విశ్వవిద్యాలయం 800 సంవత్సరాల పాటు తన సేవలు అందించింది. 12వ శతాబ్దంలో దేశంలోకి వచ్చిన ఆఫ్ఘన్ లు ఈ విశ్వవిద్యాలయాన్ని కూల్చివేశారు. అందులోని పుస్తకాలు, మాన్యుస్క్రిప్టను తగులబెట్టారు. ఈ ప్రాంతాన్ని 2016లో ఐక్యరాజ్యసమితి వారసత్వ సంపద గా ప్రకటించింది అని అన్నారు.

## సింగరేణిని కాపాడుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

సవరణ బిల్లుకు పార్లమెంటులో ఆనాడు బీఆర్ఎస్ కూడా మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. నేడు సింగరేణి విషయంలో బీఆర్ఎస్ తీరు దొంగే.. దొంగ దొంగ అన్నట్లుగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. బొగ్గు గనుల వేలం సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ నేతల మాటలు రాష్ట్రానికి మంచివి కాదన్నారు. దేశంలో ఉన్న బొగ్గు గనులను ప్రభుత్వ సంస్థలకు దక్కకుండా చేయాలని బీజేపీ చట్టం తీసుకు వచ్చిందని ఆరోపించారు. అందుకే బొగ్గు గనులు పొందాలంటే వేలంలో పాల్గొనాలని షరతు విధించిందన్నారు.

## చిన్నారులను ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**- ఘనంగా జాతీయ నులి పురుగుల దినోత్సవం**

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూన్20:** చిన్నారుల ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని జెడ్పీ బాలుర పాఠశాలలో జరిగిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఆనంతరం బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ ఎమ్మెల్యే చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పిల్లలను నులిపురుగుల నుండి సంరక్షించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇవ్వడం జరుగుతుందన్నారు.అలాగే తల్లిదండ్రులు పిల్లల పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.తినే పదార్థాలపై మూతలు పెట్టాలి.పండ్లు కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి అన్ని విధాలుగా సదుపాయాలను కల్పించి,రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ఆసుపత్రిలలో మెరుగైన వైద్యం అందిస్తుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు.ఆగస్టు 15 లోపు 53 వేల మంది ప్రభుత్వ పాఠశాలలోనీ విద్యార్థులకు బూట్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ మంజూల దేవి,డాక్టర్ శివకాంత్,మాజీ ఎంపీపీనిత్యనందం,మిన్ హాజ్, బుక్క వేంకటేశ్‌లు పాల్గొన్నారు.

## బిజేపి పై ఎంపి మల్లు రవి వ్యాఖ్యలు చేయడం తగదు

**- బిజేపి జిల్లా స్పోక్ పర్సన్ ఎడ్ల బాల వర్ధన్ గౌడ్**

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూన్20:** నాగర్ కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి దేశంలో బిజేపి ప్రభుత్వం కులిపోతుందని వ్యాఖ్యలు చేయడం శోచనీయమని బిజేపి స్పోక్ పర్సన్ ఎడ్ల బాల వర్ధన్ గౌడ్ అన్నారు.జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని కల్వకుర్తి రోడ్డు లోని ఓ హెూటల్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ...ఎంపి మల్లు రవి బిజేపి పార్టీ దేశంలో ఆంధ్రప్రదేశ్ లో తెలుగు దేశం,బిహార్ నితిశ్ కుమార్ పొత్తు లేకపోతే బిజేపి ప్రభుత్వం కులిపోతుందని వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసమని బిజెపి స్పోక్ పర్సన్ ఎడ్ల బాల వర్ధన్ గౌడ్ ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంటు ఎన్నికల్లో 99 సీట్లు వచ్చాయని ఆయన తెలిపారు.బిజేపి ప్రభుత్వానికి 240 సీట్లు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.గతంలో పదేళ్లు దేశంలో బిజేపి ప్రభుత్వం పరిపాలనను చూసి ప్రజలు మరోసారి బిజెపి పార్టీకి అవకాశం ఇచ్చారని అన్నారు.దేశంలో మరో పదేళ్లు బిజెపినే పరిపాలిస్తుందని ఆయన పేర్కొన్నారు. దేశంలో మోడీ ప్రభంజనం నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి మరోసారి బిజెపి పై వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాపోతుల శ్రీనివాస్ గౌడ్,బృందం గోపాల్ కృష్ణ,గౌరి శంకర్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో టీడీపీ చేసింది.. ఇక్కడ కాంగ్రెస్, బీజేపీ చేయలేదా?

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 20:** సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డితోపాటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. సింగరేణి రక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని అన్నారు.16 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలో నిర్ణయాత్మకంగా ఉంటామని కేసీఆర్ అన్నారని.. అయితే, 16 ఎంపీ సీట్లతో ఏం చేస్తారని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారని కేటీఆర్ మండిపడ్డారు. ఇప్పుడు 16 ఎంపీ సీట్లు వచ్చిన టీడీపీ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్‌కు చెరో 8 ఎంపీ సీట్లు ఉన్నాయి కానీ, ఆ రెండు పార్టీలు కలిసి సింగరేణిని ఖతం చేసేందుకు కుట్రపన్నుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు.బొగ్గు



గనుల వేలం పెట్టవద్దని గతంలో రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీ లేఖ రాశారని కేటీఆర్ గుర్తు చేశారు. మరి ఇప్పుడు ఎందుకు ఆయన రాజీ పడుతున్నారని ప్రశ్నించారు. దీని వెనకాల ఉన్న మతలబు ఏంటి? అని నిలదీశారు. కేసులకు భయపడుతున్నారా? అని ప్రశ్నించారు. కొత్తగా కేంద్రమంత్రి అయితే రాష్ట్రానికి ఏమైనా కొత్త ప్రాజెక్టు తీసుకొస్తారని, కానీ కిషన్ రెడ్డి మాత్రం ఉన్న గనులను అమ్ముతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.దేశంలోని పలు రాష్ట్రాల్లో వేలం లేకుండానే గనులను అప్పగించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ, సింగరేణికి మాత్రం బొగ్గు గనులు కావాలంటే వేలంలో పాల్గొనాలంటున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. అదానీకి బైలదిల్లా గని కేటాయించడం వల్ల విశాఖ ఉక్కు నష్టాల్లోకి వెళ్లిందని.. నష్టాల్లోకి వెళ్లింది కాబట్టి విశాఖ ఉక్కు అమ్ముతున్నామని కేంద్రం చెప్పిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు.నేడు సింగరేణిని ప్రైవేటుపరం చేసేందుకే వేలంలో పాల్గొనాలని చెబుతున్నారన్నారు. బొగ్గు గనులు కేటాయించకపోతే సింగరేణి నష్టాల్లోకి వెళ్తుందని కేటీఆర్ చెప్పారు. సింగరేణి మెడపై కేంద్రం కత్తి పెడితే.. రేవంత్ రెడ్డి ఆ కత్తికి సాన పడుతున్నారన్నారని కేటీఆర్ విమర్శించారు.

# ఈ సంవత్సరం బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 20:** ఈ సంవత్సరం ఘనంగా నెల రోజులపాటు బోనాల పండుగను నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆషాఢ మాసం బోనాలపై హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు.బోనాల పండగ సమీపిస్తున్న నేపథ్యంలో వివిధ డిపార్ట్మెంట్ చేయాల్సిన ఏర్పాటు ,హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న గుడిలకి విద్యుత్ అలంకరణ ,భక్తులకు తాగు ఏర్పాట్లు ,విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడడం ,దేవాలయాల వద్ద భద్రత ,పార్కింగ్ ప్రదేశాలు తదితర అంశాలపై మంత్రి ఉన్న ప్రభాకర్ అధికారులతో చర్చించారు. హైదరాబాద్ పరిధిలో 2 వేల 400కు పైగా దేవాలయాలున్నాయని.. బోనాల సందర్భంగా ఆలయాలకు ఇచ్చే నిధులు పెంచుతామని ఆయన తెలిపారు. 28 ప్రముఖ ఆలయాలకు ప్రజాప్రతినిధులే పట్టు వస్త్రాలు సమర్పిస్తారని మంత్రి తెలిపారు.కాగా, భాగ్యనగరంలో ప్రతి సంవత్సరం మొట్టమొదట గోల్కొండ బోనాలతో సందడి షురూ అవుతుంది. ఒకప్పుడు తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్క ఊరిలో బోనాల పండుగను ఘనంగా జరుపుకునేవారు. అందుకే ఈ బోనా ల పండుగను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి.. ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తూ వస్తోంది.



# లోక్‌సభ: కౌన్ బనేగా స్పీకర్..?.. ఛాన్స్ ఎవరికో?


**- లోక్‌సభ స్పీకర్ పదవి చేపట్టేది ఎవరు..? బీజేపీకే ఆ హెూదా దక్కుతుందా? ఎన్డీఏ పక్షాలు ఎగరేసుకుపోతాయా..? ఇండియా కూటమి డిమాండ్‌కు కేంద్రం తలొగ్గుతుందా.. - లేదంటే చరిత్రలో తొలిసారిగా స్పీకర్ పదవికి ఎన్నిక నిర్వహిస్తుందా..? కౌన్ బనేగా స్పీకర్..?**

**తొలి అక్షరం/ఢిల్లీ, జూన్ 20:** పార్లమెంట్ సమావేశాలు సమీపిస్తున్న వేళ.. లోక్‌సభ స్పీకర్ ఎన్నికపై ఫోకస్ పెట్టింది బీజేపీ. ఎన్డీఏ మిత్రపక్షాలతో సంప్రదింపులు ప్రారంభించింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాసంలో కేంద్ర మంత్రులు సమావేశం నిర్వహించారు. బీజేపీపాటు ఎన్డీఏ పక్షాలకు చెందిన సెంట్రల్ మినిస్టర్స్ ఈ భేటీలో పాల్గొన్నారు. స్పీకర్ ఎన్నికపై చర్చించారు.సంకీర్ణ ప్రభుత్వంలో సభాపతి పదవి అత్యంత కీలకం. అందుకే స్పీకర్ పోస్ట్‌ను తన దగ్గరే అట్టేపెట్టుకోవాలని భావిస్తోంది బీజేపీ. డిప్యూటీ స్పీకర్ పదవిని ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు ఇవ్వాలని యోచిస్తోంది. దీనిపై ఏకాభిప్రాయం కోసమే రాజ్‌నాథ్ నివాసంలో సమావేశం అయ్యారు కేంద్ర మంత్రులు. డిప్యూటీ స్పీకర్ పదవి ఏ పార్టీకి ఇవ్వాలనే అంశంపైనా కసరత్తు చేసినట్టు తెలుస్తోంది. బీజేపీ స్పీకర్ అభ్యర్థికి తాము మద్దతిస్తామని ఇప్పటికే స్పష్టం చేసింది జేడీయూ. కాబట్టి స్పీకర్ పదవి కోసం పట్టుబడుతున్న టీడీపీకే డిప్యూటీ స్పీకర్ దక్కొచ్చనే ప్రచారం జరుగుతోంది.లోక్‌సభ స్పీకర్ బీజేపీ వద్దే ఉంటే, ఓం బిర్లాకే మరో ఛాన్స్ దక్కే అవకాశం ఉందని సమాచారం. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, ఒడిశాలో బీజేడీ నుంచి బీజేపీలో చేరిన భర్తృహరి మహతాబ్ పేర్లు రేసులో వినిపిస్తున్నాయి. చివరి నిమిషంలో కొత్త పేర్లు తెరపైకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఈ నెల 24 నుంచి పార్లమెంట్ స్పెషల్ సెషన్ ప్రారంభం కానుంది. జూన్ 26న స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు లోక్‌సభ ఎంపీలు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగలేదు. ఏకగ్రీవంగానే సభాపతిని ఎన్నుకోవడం



ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈసారి విపక్ష కూటమి తమ అభ్యర్థిని బరిలోకి దించాలని చూస్తోంది. 233 మంది ఎంపీలున్న ఇండియా కూటమి.. డిప్యూటీ స్పీకర్ పదవి కావాలని డిమాండ్ చేస్తోంది. లేదంటే స్పీకర్ ఎన్నిక నిర్వహించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని వ్యూహాలు రచిస్తోంది. అదే జరిగితే స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా స్పీకర్ ఎన్నికకు శ్రీకారం చుట్టినట్టవుతుంది.

## బండి సంజయ్‌ను కలిసిన గ్రూప్ - 1 అభ్యర్థులు..



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 20 :** గ్రూప్-1 అభ్యర్థులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను కలిశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కోసం ప్రిలిమ్స్ నుండి 1:100 చొప్పున ఎంపిక చేసేలా చూడాలని నిరుద్యోగులు ఆయనను కోరారు. గత నాలుగేళ్లలో మూడు సార్లు గ్రూప్ 1 పరీక్షలను రద్దు చేయడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరిగిందని వారు మంత్రి ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే 1:100 చొప్పున మెయిన్స్ కు ఎంపిక చేస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చిన విషయాన్ని నిరుద్యోగులు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 6 నెలలైనా పట్టించుకోవడం లేదని నిరుద్యోగులు వాపోయారు.గ్రూప్ 1 పోస్టులు అత్యధికంగా ఉండటం వల్ల 1: 50 చొప్పున మెయిన్స్ కు ఎంపిక చేస్తే నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్రంలో గ్రూప్ 1 మెయిన్స్ కు 1:75 చొప్పున ఎంపిక చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 1:100 చొప్పున మెయిన్స్ కు ఎంపిక చేశారన్నారు.ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే భారీ ఎత్తున ధర్నా చేస్తామని నిరుద్యోగులు తెలిపారు. నిరుద్యోగుల డిమాండ్ న్యాయమైనదేనని బండి సంజయ్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 1:100 చొప్పున మెయిన్స్ కు ఎంపిక చేయాలని బండి సంజయ్ అన్నారు. నిరుద్యోగుల డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.

## నులి పురుగుల నిర్మూలన కోసం పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**- మున్సిపల్ చైర్మన్ దోరేపల్లి లక్ష్మీ**

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూన్20:** జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్మన్ దోరేపల్లి లక్ష్మీ 8వ వార్డు లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడి కేంద్రాలల్లో చిన్నారులకు నులి పురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది.అనంతరం పాఠ్య పుస్తకాలను స్కూల్ యూనిఫామ్స్ ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్ ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## డీఎస్సీ పరీక్షా తేదీని పొడిగించాలి

**- బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి,ప్రముఖ న్యాయవాది గౌస్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్20:** డీఎస్సీ పరీక్షా తేదీని పొడి బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి,ప్రముఖ న్యాయవాది గౌస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఒకప్రకటన ద్వారా తొలి అక్షరం తో మాట్లాడుతూ.. విద్యార్థులకు పరీక్షా సన్నద్ధానికి సమయాభావం లే నందున పరీక్షా తేదీని పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్20:** నర్సింహులపేట మండలంలోని జగ్గుతండా శివారు కొత్త తండా కు చెందిన భూక్య హుసేని అనారోగ్య కారణాలతో గురువారం మృతిచెందగా మృతదేహం వద్ద డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు హెూలీ, లింగ్యా నాయక్,హము తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగులతో రక్తహీనత

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్20:** నులి పురుగులు ఉండడం వల్ల రక్తహీనత వస్తుందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య అన్నారు.గురువారం మండలంలోని వివిధ పాఠశాలల్లో నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మోడల్ స్కూల్, జడ్పీపిఎస్ఎస్ హై స్కూల్,యుపిఎస్ స్కూల్, అంగన్వాడి సెంటర్లలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో విద్యార్థులకు నులి పురుగుల నివారించే మాత్రలు పంపిణీ చేశారు.అనంతరం ఆల్బెండజోల్ టాబ్లెట్స్ విద్యార్థులకు వేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆనందబాబు,సిహెచ్ ఓ బాలాజీ, సూపర్వైజర్ సుజాత, ఏఎన్ఎం ప్రసన్నకుమారి,ఎంఎల్హెచ్ పి.అన్వేష్ , ఆశాలు జ్యోతి,వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అగ్రోస్ రైతు సేవ కేంద్రంలో గ్లైఫోసిట్ గడ్డి మందును స్వాధీన పరుచుకున్న అధికారులు

**తొలి అక్షరం/దంతాలపల్లి,జూన్20:** దంతాలపల్లి మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో గల శ్రీ అగ్రోస్ రైతు సేవ కేంద్రంలో ఎస్సై కరుణాకర్, మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్ ఆధ్వర్యంలో 26 లీటర్ల గ్లైఫోసిట్ గడ్డి మందును స్వాధీన పరుచుకోవడం జరిగింది.ఈ గడ్డి మందుకు సంబంధించి స్టాప్ సేల్ ఆర్డర్ ను మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్ ఇష్యూ చేయడం జరిగింది.ఈ తనిఖీల్లో ఏఈఓ లు దీక్షిత్, శిరీష లు ఉన్నారు.



# హుస్సేన్ నాయక్‌కి ఘనంగా స్వాగతం పలికిన బిజేపి కార్యకర్తలు

**తొలి అక్షరం/దంతాలపల్లి,జూన్20:** నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి ఘనంగా స్వాగతం పలికిన బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్,డోర్నకల్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి,దంతాలపల్లి మండల అధ్యక్షులు సందెల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళి,మండల కోశాధికారి చిన్నాల ప్రవీణ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు దిలీప్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు అల్లం సాయి కుమార్,ఒర్రే ఉమేష్ యాదవ్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సరెడ్డి రాణి రెడ్డి,నాగిరెడ్డి అనిల్ రెడ్డి,మల్పరాజు ఉమేష్,గ్రామస్తులు అక్కర యుగంధర్,సితారపు అర్జున్,కోమటి శ్రీనివాస్,కోరిపల్లి ఉదయ రెడ్డి,మాజీ సర్పంచ్ జాటోత్ కిషన్ నాయక్, చీకటి ఉప్పలయ్య తదితరులు కలిసి ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామంలో ఉన్న గిరిజనుల ఇండ్లను గతంలో దౌర్జన్యంగా బొడ్లాడ క్రాస్ రోడ్డు వద్ద కూల్చిన



ఇళ్లపై జాటోత్ హుస్సేన్ నాయక్ ఎస్టీ కమిషన్ సభ్యునికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.మేము ఎంతో కష్టపడి డబ్బులు పెట్టి జాగా కొనుక్కొని గ్రామపంచాయతీ పర్మిషన్ తో ఇల్లు నిర్మించుకుంటే దౌర్జన్యంగా పోలీసులను పెట్టి తమ ఇండ్లను



కూల్చివేసి తమ ల్యాండ్ ను ప్రభుత్వం కబ్జా చేసిందని ఆరోపించారు.దీనిపైన సమగ్ర విచారణ జరిపి తమ భూములు తమకు ఇప్పించి కూల్చిన ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని ఎస్టీ కమిషన్ సభ్యునికి ఫిర్యాదు చేశారు.

# మండల కేంద్రంలో ఘనంగా మాలతి రెడ్డి జన్మదిన వేడుకలు

**- విద్యార్థులకు పెన్నులు,నోట్ బుక్స్ పంపిణీ**

**- వికలాంగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్20:** నర్సింహులపేట మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పళ్ళ మాలతి రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమల యాదగిరి,యూత్ కాంగ్రెస్ నాయకులు కాసా యాకన్న,కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్



తినిపించుకున్నారు. అనంతరం విద్యార్థులకు బుక్స్,పెన్నులు, వికలాంగులకు పండ్లు,బెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సంధ్బంగా ఆమె మాట్లాడుతూ...ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవిలో ఉండాలని పలువురు పేర్కొన్నారు. అనంతరం పెద్దనాగరం స్టేజ్ గ్రామంలో ఆమె జన్మదినం సందర్భంగా పలువురు కార్యకర్తల అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పెద్ద నాగారం స్టేజ్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దోమల యాదగిరి,యూత్ కాంగ్రెస్ నాయకులు కాసా యాకన్న,పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు మందసత్యం,నిమ్మల శ్రీను,కొంపల్లి యాకన్న,యాకూబ్,యాకయ్య తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

**- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్20:** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నియమ నిభంధనలు పాటించకుండా సామాన్య,నిరుపేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ పుట్టగొడుగుల్లా వెలసిన ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సాధారణ,మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నర్సరీ నుండి మొదలుకొని పదవతరగతి వరకు నాణ్యత గలా విద్యను అందిస్తామని చెప్తూ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మండల కేంద్రం లో ఒక ప్రముఖ విద్యాసంస్థ నర్సరీ విద్యార్థుల కు రూ.17,500 రూపాయలు మొదలుకొని రూపాయలు అని బాహాటంగానే ఫీజుల ధరలు చూపే బోర్డులను ప్రదర్శిస్తున్నారని అన్నారు.అదేవిధంగా పాఠశాలల్లో జాయిన్ అయిన క్రమం నుండి విద్యాసంవత్సరం ముగిసే వరకు ఇంకా లెక్కలేనన్ని ఫీజులు వసూళ్లకు పాల్పడుతూ ఒకవేళ ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉన్న విద్యార్థులను తోటి విద్యార్థుల ముందు చిన్న చూపు చూడడం పరీక్షలకు హాజరు కానివ్వకపోడం వంటి దుశ్చర్యలకు



పాల్పడుతున్నారని అన్నారు.ఇప్పటికయినా తల్లిదండ్రులు మేల్కొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పథకం ద్వారా నాణ్యమైన విద్య ను అందించాలనే ప్రణాళికతో ముందుకు పోతున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదువుకోవడానికి సహకరించాలని ఆయన కోరారు.అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సంస్థలల్లో చదివే జర్నలిస్టు ల పిల్లలకు రాయితీతో కూడిన ఫీజులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు.తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రయివేటు విద్యాసం స్థల ఆర్థిక దోపిడీ ని అరికట్టే చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం సరికాదు




**- ప్రత్యక్ష పద్ధతిన పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహించాలి**

**- టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కవిత**

**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్20:** ఉపాధ్యాయులకు ప్రభుత్వం పదోన్నతులు కల్పించడంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరియైనది కాదని ప్రత్యక్ష పద్ధతిన కౌన్సెలింగ్ నిర్వహించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కవిత డిమాండ్ చేశారు.గురువారం టిపిటిఎఫ్ నెల్లికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ అధ్యక్షతన జెడ్పిహెచ్ఎస్ ఆలేరులో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా కవిత హాజరై మాట్లాడుతూ..ఆన్లైన్ ద్వారా నిర్వహించిన ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ వల్ల ఉపాధ్యాయులకు నష్టమే కలిగిందని విచారం వ్యక్తం చేశారు.ఏ సబ్జెక్టులో పదోన్నతికి సిద్ధంగా ఉన్నారో ఉపాధ్యాయుల నుండి సంసిద్ధత తీసుకోకుండా అర్హత ఉన్న అన్ని సబ్జెక్టులలో కొంతమంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించారని పేర్కొన్నారు.దీని మూలంగా పలువురు ఉపాధ్యాయులకు మూడేసి సబ్జెక్టులలో పదోన్నతి ఉత్తర్వులు పొందగా వారు ఒకే సబ్జెక్టులో పదోన్నతి తీసుకోవడం వల్ల మిగిలిన సబ్జెక్టులు మళ్ళీ ఖాళీగా మారుతున్న పరిస్థితి నెలకొన్నదని అవేదన వ్యక్తం చేశారు.వివిధ పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతతో పాటుగా పదోన్నతికి అర్హత ఉన్న పలువురు ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని కోల్పోయారని వాపోయారు.ఈ పదోన్నతుల ప్రక్రియను ఆన్లైన్ ద్వారా కాకుండా ప్రత్యక్ష పద్ధతిలో కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు.వారి అభిప్రాయాల్ని పరిగణలోకి తీసుకోకుండా ఉపాధ్యాయ సంఘాల తో చర్చించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకు వెళ్లడం సరికాదని అన్నారు. కే.బిక్షపతి,బిక్షపతి,జయప్రకాష్, అనిత,స్రవంతి,హరీష్,ఇమామ్,ఉదయ్ కిరణ్,ప్రవీణ్ కుమార్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో కొరవడిన పర్యవేక్షణ

- పట్టించుకోని ఆపరేటర్లు
- చోద్యం చూస్తున్న అధికారులు



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్20:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అభయహస్తం గ్యారంటీ పథకాలకు సంబంధించి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో అధికారుల పర్యవేక్షణ మండలంలో కొరవడింది.ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియలో లబ్ధిదారులు నిర్లక్ష్యమైన సమాధానం చెబుతున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.అభయస్తం గ్యారెంటీ పథకాలలో గృహ జ్యోతి పథకంలో లబ్ధి పొందుటకు జీరో బిల్ రావట్లేదని సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్లకు వెళ్తే సరైన సమాధానం చెప్పక దూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.సంబంధిత అధికారులు దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన లబ్ధిదారులకు అండగా నిలవాల్సిన అధికారులు నిర్లక్ష్యమైన సమాధానం చెప్పడంతో లబ్ధిదారులకు వేనుతిరుగుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడి ప్రజల దరఖాస్తులకు పరిష్కరణ దిశగా అధికారులు వెళ్లాలని ప్రజలు కోరుతున్నారు.

## పట్ల ప్రభాకర్ భౌతికయానికి నివాళు లర్పించిన గుంతేటి వీరభద్రం



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్20:** తిరుమలాయ పాలెం మండలంలోని మాదిరిపూరం గ్రామంలో పట్ల ప్రభాక ర్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ మాదిరిపురం గ్రామానికి వెళ్లి పట్ల ప్రభాకర్ భౌతికయానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది.అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ మనోధైర్యాన్ని ఇచ్చారు. ఖమ్మం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొట్టే సుధాకర్,గుమ్మడి కనకరాజు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్స్ దాసరి శ్రీనివాస్,పాలపాటి మిన్ను,మెట్టు వెంకటేశ్వర్లు, గొడిశాల వీరయ్యలు తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో గండమల్ల ఉపేందర్ అనే వ్యక్తి అకాల మరణించడంతో బచ్చోడు గ్రామం వెళ్లి గండమల్ల ఉపేందర్ కు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చినారు.

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ

- పాఠశాల హెచ్‌ఎం బి.వెంకటేశ్వర్ రావు

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్20:** తొర్రూర్ మండలం హరిపిరాల హైస్కూల్ లో గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం బీ.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ... విద్యార్థులు ఆహారం ఇతర పదార్థాలు తినే ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అన్నారు.స్వచ్ఛమైన నీరు వేడి ఆహార పదార్థాలను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.రవి, సుధాకరా చారి,చంద్ర ప్రకాష్,మధుకర్,రాజేశ్వర్, కుమార్,శంకర్,సంపత్,నారాయణ,సంపత్ కుమార్, మహేందర్,రవీందర్,శ్రీనివాసులు,రాజు,రవి,సతీష్,ఆశా కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యమే దేశానికే బంగారు భవిష్యత్తుకు పునాది

- ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్20:** విద్యార్థుల ఆరోగ్యమే దేశ సంపదకు,దేశం బంగారు భవిష్యత్తుకు పునాది రాయి అని ఎంపీపీ బోడ మంగిలాల్ నాయక్ అన్నారు.మండలంలోని కేజీబివిపాఠశాలలో మండల వైద్యాశాఖ అధికారులు నులి పురుగుల నివారణ కై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు నులి పురుగుల మాత్రాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగిలాల్ నాయక్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారనీ,అరోగ్యకరమైన విద్యార్థులే అన్ని రంగాల్లో రణీస్తారనీ,రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో పాలేరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులు సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఎంపిడిఓ శేషాద్రి,కస్తూరిబాయ్ పాఠశాల ప్రిన్సిపల్ కే.రమా కుమారి, వైద్యాధికారులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాలల ఐక్యత హక్కుల కోసం పనిచేస్తాం

- మాల మహానాడు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొట్టే సుధాకర్ గుమ్మడి కనకరాజు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్20:** మాలల ఐక్యత,హక్కుల కోసం పని చేస్తూ ముందుకు పోతామని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు అన్నారు.గురువారం విలేఖరులతో మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ పెద్దల నిర్ణయాల ప్రకారం వారి సహకారంతో ఎస్సీ కులాల మధ్య జరుగుతున్నటువంటి ఏబిసిడి ల వర్గీకరణను పూర్తిస్థాయిలో అడ్డుకుంటామని అన్నారు.దానికోసం దీర్ఘకాలిక కార్యక్రమాన్ని తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు.అంతేకాదు వారితో మంచి స్నేహ సంబంధాలతొ కలిసిమెలిసి ఉంటామని అన్నారు. రెండు సమాజిక వర్గాలు ఐక్యతతో రిజర్వేషన్ శాతాన్ని పెంచుకు ంటామని అందుకోసం కలిసి ఉద్యమాలు చేయుటకు అవగాహన





కుదురుచుకుంటామని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ధనిక వర్గాలకు వ్యతిరేకంగా సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాలలో వెనుకబడినటువంటి బహుజనులందరినీ కలుపుకొని బహుజన సమాజ నిర్మాణం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆసియా సాధనాలనుపునికి పుచ్చుకొని ముందుకు సాగుతామని అన్నారు.రాబోయే రోజులలో బహుజన వాదులు రాజకీయ అధికారము కోసం పోటీ చేసిన ప్రతి చోట మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ తరపున పూర్తిస్థాయిలో మద్దతు ఉంటుందని పెద్దల నిర్ణయాల ప్రకారంగా ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు ఉంటాయని వారి యొక్క అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు.భవిష్యత్తులో బూర్జవ అధికార పార్టీల ఆదిపత్య కులాలకు వ్యతిరేకంగా మాల మహానాడు సంఘం ఉంటుందని ఏ ఒక్క పార్టీకి వత్తాసు పలకదని ఒక ఆదర్శప్రయమైన బలమైన సంఘంగా జిల్లాలో ఉంటుందని తెలియజేశారు. ఈ జిల్లాలో ఎక్కడ ఏ మారుమూల ప్రాంతంలోనైన దళితులపై దాడులు జరిగిన భౌతిక దాడులకు గురైనటువంటి తమ జాతి బిడ్డలకు ఎన్నంటి ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

- పాఠశాల హెచ్‌ఎం బి.వెంకటేశ్వర్ రావు



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్20:** తొర్రూర్ మండలం హరిపిరాల హైస్కూల్ లో గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మందులు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం బీ.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ... విద్యార్థులు ఆహారం ఇతర పదార్థాలు తినే ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అన్నారు.స్వచ్ఛమైన నీరు వేడి ఆహార పదార్థాలను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎం.రవి, సుధాకరా చారి,చంద్ర ప్రకాష్,మధుకర్,రాజేశ్వర్, కుమార్,శంకర్, సంపత్,నారాయణ,సంపత్ కుమార్, మహేందర్, రవీందర్,శ్రీనివాసులు,రాజు,రవి,సతీష్,ఆశా కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ

- పాఠశాల హెచ్‌ఎం పాకా రమేష్ బాబు



**తొలి అక్షరం/పర్వతగిరి,జూన్20:** పర్వతగిరి జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మందులు పంపిణీ చేశారు.ఈ నట్టల నివారణ కార్యక్రమాన్ని ఎంపీటీసీ మాడుగుల రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ...విద్యార్థులు ఆహారం ఇతర పదార్థాలు తినే ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని తెలిపారు.విద్యార్థులు ప్రతిరోజు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. స్వచ్ఛమైన నీరు వేడి ఆహార పదార్థాలను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు,కార్యదర్శి రఘు,వైద్య సిబ్బందులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డి వార్మింగ్ 87 శాతం పూర్తి చేశాం: వైద్యాధికారి సురేష్

**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్20:** ఇనుగుర్తి. మండలంలో జాతీయ డి వార్మింగ్ ప్రోగ్రాం పురస్కరించుకుని గురువారం స్థానిక పిహెచ్సి ఆధ్వర్యంలో 1-19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు నులిపురుగుల నివారణ కోసం గురువారం ఆల్బెండజోల్ టాబ్లెట్స్ 87 శాతం మందికి పూర్తి చేసినట్టు మండల విద్యాధికారి డాక్టర్ సురేష్ తెలిపారు.మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు అంగన్వాడి పాఠశాలల్లోని 4,436 మంది బాలబాలికలకు 3,879 మందికి మాత్రలు వేశామన్నారు.మిగిలిన బాల బాలికలకు 27న మరోసారి ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు మెడికల్ ఆఫీసర్లు తెలిపారు. వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారన్నారు.



# నులిపురుగుల మాత్రల పంపిణీ

**తొలి అక్షరం/పాపన్న పేట,జూన్20:** పాపన్న పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు వైద్య సిబ్బంది నులి పురుగుల మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నర్సింలు మాట్లాడుతూ...ఈ మాత్రల వల్ల విద్యార్థులకు ఎదుగుదల,కడుపునొప్పి నివారణకు ఉపయోగ పడుతుందని తెలిపారు.అలాగే విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసినట్లు ప్రిన్సిపాల్ చెప్పారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాగ్యలక్మి,శ్రీనివాస్, సంతోష్,ప్రవీణ్ కుమార్,రమేష్,మెడికల్ సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# విచ్చలవిడిగా డంపులు

**- యథేచ్ఛగా ఇసుక దందా**
**- పట్టించుకోని అధికారులు**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్20:** నర్సింహులపేట మండలం జయపురం, కౌసల్యాదేవిపల్లి,పకిరా తండా, కొమ్మల వంచ, బొజ్జన్నపేట,రామన్నగూడెం గ్రామాల్లో అనధికార గ్రామ శివారులోని ఆకేరు వాగులో అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరుకాయలుగా యథేచ్ఛగా కొనసాగుతుంది.ఇసుక బకాసురులు ఏకంగా రవాణాతో రహదారి ఏర్పాటు చేసుకుని మరీ దందాకు తెరలేపుతున్నారు.పదుల సంఖ్యల ట్రాక్టర్లతో రాత్రి, పగలు తేడా లేకుండా వందల ట్రిప్పులు ఇసుక రవాణా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు.ఆకేరు ఏటి పరివాహక గ్రామాల నాయకులు కొంతమంది ముఠాగా ఏర్పడి, ఇసుక వేలంపాటలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు.కాసులు కురిపిస్తున్న ఈ ఇసుక అక్రమ వ్యాపారాలను అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు.రాత్రి,పగలు తేడా లేకుండా ప్రభుత్వ కార్యాలయాల ముందు నుండే రవాణా చేస్తున్న అటు వైపు కన్నెత్తి చూడటం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.మైనర్లను డ్రైవర్లు గా ఏర్పాటు చేసుకొని ఈ దందా ను నిర్వహిస్తున్నారు. సహజ వనరులను కాపాడాల్సిన అధికారులు అక్రమార్కులతో దోస్తీ చేస్తున్నారని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి.నిభందనలకు విరుద్ధంగా అగ్రికల్చర్ వాహనాలకు వ్యాపార అనుమతులేలా ఇస్తున్నారని అధికారులను ప్రశ్నిస్తున్నారు.యేటి గట్టున ఉన్న పొలాలు,మామిడి తోటలు అడ్డాలుగా మార్చుకుని ఇసుక దందా కొనసాగిస్తున్నారు. నిబంధనలు నీళ్ళపాలు చేసి ఇసుకను దొంగల పాలు చేస్తున్నారు.ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన స్పందించని పై అధికారుల తీరు కూడా సహజంగా పని ఒత్తిడిలో జరుగుతుందా లేదా క్షేత్ర స్థాయి అధికారులు చేతివాటం లో భాగస్వామ్యాలున్నాయా అని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడానికి కృషిచేయాలని, సహజవనరులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంను నిర్వహించనున్న ఆర్టీసీ అధికారులు



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్20:** తొర్రూర్ డివిజన్ పరిధిలోని గ్రామాలు పట్టణాలకు చెందిన ప్రజలు తమకు ఏవైనా సమస్యలు ఉన్నచో విన్నవించుకునేందుకు తొర్రూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి డయల్ యువర్ డిఎం ప్రోగ్రామ్‌ను ఈ నెల 21వ తేదీన ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రజలు కేవలం ఆర్టీసీకి సంబంధించిన అంశాలను మాత్రమే ప్రస్తావనకు తీసుకురావాలని కోరారు.

## ఉపాధ్యాయ బదిలీలు ఆఫ్ లైన్ విధానంలోనే చేపట్టాలి

**- మండల పీఆర్టీయు కార్యదర్శి పంతులు రాజు**

**తొలి అక్షరం/పాపన్న పేట,జూన్20:** ఆఫ్ లైన్ విధానంలోనే బదిలీలు చేపట్టాలని పి ఆర్ టి యు పాపన్నపేట మండల కార్యదర్శి పంతులు రాజు ప్రభుత్వాన్ని కోరారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ....ఇటీవల మల్టీజోన్ 1లో చేపట్టిన పదోన్నతులలో అనేక సాంకేతికపరమైన సమస్యలు తలెత్తాయని చెప్పారు.కొంత మంది టీచర్ లు ఏ ప్రమోషన్ వస్తుందో తెలియక అర్హత ఉన్న అన్ని సబ్జెక్టులకు ఆప్షన్ ఇవ్వడం వలన కొంతమంది మూడు సబ్జెక్టులలో ప్రమోషన్ పొందే అవకాశం ఉంటుందన్నారు.దీంతో ఒక సబ్జెక్టులో మాత్రమే చేరడం వల్ల,మిగతా రెండు సబ్జెక్టు పోస్టులు బ్యాక్ లాగ్ అయ్యే అవకాశం ఉందన్నారు.అయితే స్కూల్ అసిస్టెంట్ తో పోల్చుకుంటే ఎస్జీటీలు ఎక్కువ ఉంటారు కాబట్టి వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఆప్షన్స్ ఇవ్వడం అనేది ఉపాధ్యాయులను ఎంతో ఇబ్బందులకు గురిచేస్తుందని చెప్పారు.సీనియార్టీ లిస్టులో ఒక వెయ్యి నంబరు ఉన్న ఉపాధ్యాయుడు 1000 ఆప్షన్లు ఇవ్వడం వల్ల ఎంతో గందరగోళానికి గురి అయ్యే ఆస్కారం ఉందని వాపోయారు.కావున ఉపాధ్యాయ బదిలీలు ఆఫ్ లైన్ విధానంలోనే చేపట్టాలని,ఒకవేళ అలా వీలు కాకపోతే రోజుకు 300 చొప్పున వెబ్ ఆప్షన్లు ఇస్తూ ఆన్ లైన్ విధానంలో బదిలీలు కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పాఠ్యపుస్తకాల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలను సీజ్ చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), జూన్20:** నెక్కొండలో భారత విద్యార్థి ఫెడరే షన్ ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యోదయ హై స్కూల్ ముందు ధర్నా చేయడం జరిగింది. నెక్కొండ మండల కార్యదర్శి బానోతు వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమా వేశంలో వరంగల్ జిల్లా కార్యదర్శి యారి ప్రశాంత్ మాట్లాడుతూ..నెక్కొండ మండలం లో ఉన్నటు వంటి విద్యోదయ హై స్కూల్ ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా తన ఇష్ట రాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ ఇదే కాకుండా పాఠ్య పుస్తకాల పేరుతో తల్లితండ్రుల నుంచి ఫీజులు వసూలు చేయడం జరుగుతుందని తెలిసి ప్రశ్నించిన విద్యార్థి నాయకుల పై కేసు పెడతా అని బెదిరించడం సిగ్గుచేటు అని అన్నారు.నెక్కొండ మండలంలో అడ్డు అదుపు లేకుండా యూనిఫామ్ బుక్స్ ల పేర్లతో ఒక కార్పొరేట్ విద్యా వ్యవస్థ డబ్బులు వసూలు జరుగుతుంది.ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకోవడంతో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ రత్నమాల వచ్చి పాఠ్య పుస్తకాలను సీల్ చేయడం జరిగింది.ఆర్థిక ఫీజులు వసూలు చేసిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.మండల విద్యాశాఖ అధికారులు,ఎమ్మెన్వో రవికుమార్,సిఆర్పి శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ విస్తరణ కొరకు కృషి చేయాలి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్20:** బిఎస్పి పార్టీ విస్తరణ కొరకు కృషి చేయాలని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు మట్టే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.గురువారం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో జరిగిన ముఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాన్షీరామ్ పని విధానం తో బిఎస్పిని నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ రంగాలలో,రాజకీయ వాటా ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత బహుజనులకు దక్కాలి అనే నినాదంతో పనిచేయాలనీ అన్నారు.బహుజనులు పనిచేయాలని అలాగే తెలంగాణ రాష్ట్రంలో జరిగే ప్రభుత్వ తప్పిదాలను గుర్తించి భవిష్యత్తులో వాటిని ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యం చేయడమే తమ పని విధానం కావాలి ముఖ్య నాయకులు చర్చించడం జరిగింది.పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు మట్టి నాగేశ్వరావు,అసెంబ్లీ నాయకులు కొమ్ము పూలే, మండల నాయకులు,మట్టే బాలరాజు,ఎల్. నాగరాజు, పోలే పొంగు,నాగరాజు,పోలే పొంగు గోపి,పోలే పొంగు శ్రీకాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉదారత చాటిన పూర్వ విద్యార్థి

**- వైద్యులు మన్నె ఉపేందర్**




**తొలి అక్షరం/పాపన్నపేట,జూన్20:** తాను చదివిన పాఠశాలను మరువకూడదని తాను వైద్య వృత్తిలో విదేశాల్లో స్థిరపడినా ఏదైనా సహాయం చేయాలనే తలంపుతో సేవకు శ్రీకారం చుట్టాడు. వివరాల్లోకి వెళితే మన్నె ఉపేందర్ ప్రాథమిక ఉన్నత విద్యాభ్యాసం పాపన్నపేటలో చేశాడు.తాను చదివిన పాఠశాలకు కావలసిన వస్తు సామాగ్రి ఫర్నిచర్,నీటి శుద్ధి యంత్రం,అల్మారా,బూట్లు,నోట్ పుస్తకాలు, పెన్నులు,పెన్సిల్ కిట్లు,గ్రంధాలయ పుస్తకాలు, భోధనాభ్యసన సామాగ్రిని గురువారం వారి ప్రతినిధి కైలాస్ రాజేశ్వర్ పాఠశాల ఉపాధ్యాయులకు అందించారు.విలువైన సామాగ్రి అందించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మండల నోడల్ అధికారి ప్రతాపరెడ్డి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, శ్రీనివాస్ రావు,పాఠశాల చైర్మన్ శ్రీరాం భవాని,మాజీ చైర్మన్ దుర్గా గౌడ్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత, జయవర్ధన్, నాగరాజు,కిషన్,అంజాగౌడ్,రాజు,ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రాములు అంత్యక్రియలో పాల్గొనాలి

**- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్**

**తొలి అక్షరం/పర్వతగిరి,జూన్20:** పర్వతగిరి మండల కేంద్రనికి చెందిన ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ధర్మయ్య మాదిగ తండ్రి జిల్లా రాములు అనారోగ్య సమస్యతో మరణించగా నేడు 21న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ,రాష్ట్ర, జిల్లా,మండల నాయకులందరూ జిల్లా రాములు కి అంత్యక్రియలో పాల్గొనాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి,పర్వతగిరి మండల ఇన్చార్జి లు పిలుపునిచ్చారు.


## అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష సమావేశం

**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూన్20:** చెన్నారావుపేట మండలం లోని ఎంపీడీఓ ఆఫీస్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై మండల అధికారులతో మండల స్పెషల్ ఆఫీసర్ డా.ఎం బాలకృష్ణ సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సంద్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయించాల ని పనులు పూర్తి అయిన పాఠశాలలో ఎంబి రికార్డ్స్ లను పరిశీలించాలని మండల అధికారుల కు తెలిపారు. పాఠశాలలో త్రాగునీటి వసతి,టాయిలెట్స్,తరగతి గదులు రిపేర్,కిచెన్ షెడ్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని తెలిపారు.అలాగే వర్క్ చేసిన వాటికి మాత్రమే బిల్లులు అందజేసి ఎంబి రికార్డ్స్ ను త్వరగా పూర్తి చేసి అంద జేయాలని తెలిపారు.పనులు పూర్తి అయిన పాఠశాలలను మండల స్ట్రూట్ ని ఆఫీసర్స్ పనులను,నాణ్యత ను పూర్తిగా పరిశీలించడం జరుగుతుందని స్పెషల్ ఆఫీసర్ ఎం.బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.గోవిందరావు,మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ,ఈఓపిఆర్డీ ఆఫీస్ సూపర్డెంట్ దయాకర్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ,ఏఈ నరేష్,ఐసీడీఎస్ అధికారులు రాధ,మంజుల,ఏఈఓలు స్మితా,వినయ్, రఘుపతిరెడ్డి,ఎంఆర్సి సిబ్బంది అశోక్,స్వప్న,సీఆర్పీ లు సంపత్,బాలు,శిల్ప,స్వామి తదితరులు పాల్గొన్నారు.



## టాస్క్ ఫోర్స్ పోలీసు,చెన్నారావుపేట పోలీసుల ఆధ్వర్యంలో రేషన్ బియ్యం పట్టివేత

**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూన్20:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ముగ్దుంపురం గ్రామానికి చెందిన కొమ్మ శివ అతని తండ్రి కొమ్మ చంద్రమౌళి అను ఇద్దరు ప్రభుత్వం పంపి ణీ చేసేటువంటి రేషన్ బియ్యంను అక్రమంగా కలిగి ఉన్నారని నమ్మదగిన సమాచారం రాగా పోలీసులు టాస్క్ ఫోర్స్ వారు స్థలం పరిశీలనకు వద్దకు వెళ్లగా అక్కడ సుమారుగా 50 క్వింటాళ్ల బియ్యంను స్వాధీనం చేసుకోవడం జరిగింది.అయితే ఆ స్థలంలో నూకలు తయారు చేసే మిషన్ ఉండగా ఆ మిషన్ ను నిందితులను ఇద్దరిని చెన్నరావుపేట్ పోలీసు తమ ఆధీనంలోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.



## సహో మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.48వేలను అందించిన మిత్రులు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్20:** వరంగల్ పోచమ్మ మైదాన్ కి చెందిన కందుల క్రాంతి ఇటీవల గుండె పోటు తో మరణించగా ఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ అనంత సాగర్ 2007-11బ్యాచ్ బిటెక్ మిత్రులు 48వేల రూపాయలను క్రాంతి తల్లి తండ్రుల కి అందించి క్రాంతి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో క్రాంతి మిత్రులు ఉమాశంకర్, పులిశెరు రాజేందర్,చింపన నరేష్,రాజేష్,సంతోష్, రిజవన్, రంజిత్,రాకేష్,సదానందం,గణేష్,బండి రమేష్ లు పాల్గొన్నారు.





## ఓరి దేవుడా..! ఇవేం ఫోజులు అమ్మడి.. మిథిలా మంటలెక్కించిందిగా..

చేసింది ఒక్క నే కానీ కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారింది ముద్దుగుమ్మ మిథిలా పాల్కర్. పాల్కర్ 2014లో మరాఠీ భాషా షార్ట్ ఫిలిం మజా హనీమూన్‌లో తొలిసారిగా నటించింది.అలాగే ఈ బ్యూటీ హిందీ తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది.చేసింది ఒక్క నే కానీ కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారింది ముద్దుగుమ్మ మిథిలా పాల్కర్. పాల్కర్ 2014లో మరాఠీ భాషా షార్ట్ ఫిలిం మజా హనీమూన్‌లో తొలిసారిగా నటించింది.అలాగే ఈ బ్యూటీ హిందీ తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది.కత్తి బట్టి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది మిథిలా పాల్కర్. మరాఠీలో మురాంబ అనే తో మెప్పించింది. ఈ కు గాను ఫిల్మ్‌ఫేర్ మరాఠీ అవార్డు గెలుచుకుంది ఈ సుందరి.తెలుగులో ఈ చిన్నది ఒకే ఒక్క చేసింది. విశ్వక్ సేన్ హీరోగా నటించిన ఓరి దేవుడా తో ప్రేక్షకులను అలరించింది. ఈలో తన నటనతో ఆకట్టుకుంది మిథిలా పాల్కర్.ఇక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంది. క్రేజీ క్రేజీ స్టిల్స్ తో అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా కొన్ని ఫోటోలను అభిమానులతో పంచుకుంది.



## క్యాజువల్ లుక్కే కానీ కేక పెట్టించిందిగా.. ఫరియా అందానికి ఫిదా అవ్వాల్సిందే

ఫరియా అబ్దుల్లా.. జాతిరత్నాలు తో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ హైదరాబాదీ అందం. తొలి తో నటనతో ప్రేక్షకులను మెప్పించింది. అమాయకపు పాత్రలో ఆకట్టుకుంది ఫరియా అబ్దుల్లా.ఫరియా అబ్దుల్లా.. జాతిరత్నాలు తో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ హైదరాబాదీ అందం. తొలి తో నటనతో ప్రేక్షకులను మెప్పించింది. అమాయకపు పాత్రలో ఆకట్టుకుంది ఫరియా అబ్దుల్లా.


# ప్రియాంక చోప్రా దుకాణం బంద్..



గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా పెళ్లయ్యాక విదేశాల్లో సెటిల్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు భర్త, పిల్లలు, హాలీవుడ్ సినిమాలు అంటూ పూర్తిగా బిజీ అయిపోయింది.అయితే కొన్నేళ్ళ క్రితం ఆమె న్యూయార్క్ లో ఓపెన్ చేసిన రెస్టారెంట్ తాజాగా మూతబడింది. మరి ఈ స్టార్ హీరోయిన్ రెస్టారెంట్ ఇలా మూతబడడానికి కారణం ఏంటో ఓ లుక్కేద్దాం.ప్రియాంక చోప్రా న్యూయార్క్ సిటీ రెస్టారెంట్ సోనాను జూన్ 30న తర్వాత శాశ్వతంగా క్లోజ్ చేస్తామని ఆ సంస్థ ప్రకటించింది. సోనా మూడు సంవత్సరాల క్రితం భారతీయ పూజా కార్యక్రమంతో భారతీయ వంటకాల స్పెషల్ గా న్యూయార్క్ లో ఓపెన్ చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ప్రియాంక చోప్రానే సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఇక అప్పటి నుంచి ఈ రెస్టారెంట్ కు చాలా మంది తరచూ వచ్చేవారు. ముఖ్యంగా న్యూయార్క్‌లో భారతీయ ఆహారాన్ని తినాలని కోరుకునే ప్రముఖులకు ఈ రెస్టారెంట్ కేరాఫ్ అడ్రస్ గా మారింది.ఇన్‌స్టాగ్రామ్‌లో దాని మూసివేత వార్తలను రెస్టారెంట్ షేర్ చేసింది. “మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం తర్వాత సోనాను మూసేస్తున్నాము. మా తలుపుల గుండా నడిచిన ప్రతి ఒక్కరికీ మేము ఎనలేని కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. మీకు సేవ చేయడం మా గొప్ప గౌరవం” అని రెస్టారెంట్ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. అంతేకాకుండా “సోనా ఆఖరి సేవ ఆదివారం, జూన్ 30న బ్రంచ్ అవుతుంది” అని తెలిపారు.సోనాను 2021లో ప్రియాంక చోప్రా, మనీష్ గోయల్ కలిసి స్టార్ట్ చేశారు. అయితే ప్రియాంక 2023 చివరిలో ఈ రెస్టారెంట్ తో తన భాగస్వామ్యాన్ని ఎండ చేసినట్టు తెలిసింది. ప్రియాంక టీం ఈ విషయంపై అప్పుడే ఒక ప్రకటన విడుదల చేశారు. “సోనాను జీవితంలోకి తీసుకురావడం ఆమె కెరీర్‌లో గర్వించదగిన, ముఖ్యమైన క్షణం. సినిమాలు, టీవీ కోసం ఆకర్షణీయమైన కంటెంట్ ద్వారా అయినా లేదా భారతదేశంలోని హాట్ వంటకాలను ప్రతిబింబించే అందంగా పూత పూసిన వంటకం ద్వారా అయినా.. కథ చెప్పడం ద్వారా భారతీయ సంస్కృతిని తెరపైకి తీసుకురావడానికి ప్రియాంక ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుంది.“ఆమె భాగస్వామ్యం, మద్దతుకు మేము కృతజ్ఞులం. ఆమె ఇకపై సృజనాత్మక భాగస్వామిగా పాల్గొనపప్పటికీ, ప్రియాంక సోనా కుటుంబంలో భాగమే. మేము మా సంబంధిత కొత్త అధ్యాయాల కోసం ఎదురు చూస్తున్నాము” అని మనీష్ పీపుల్ మ్యాగజైన్‌తో అన్నారు. ప్రియాంకతో కలిసి పని చేయడం అనే ఒక కల నిజమైంది అని ఆయన అన్నారు. మొత్తానికి ప్రియాంక చోప్రా రెస్టారెంట్ క్లోజ్ అవుతోంది అన్నమాట.కాగా ప్రియాంక సినిమాల విషయానికొస్తే కొన్ని రోజులుగా ఆస్ట్రేలియాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న ది బ్లఫ్ మూవీని చిత్రీకరిస్తున్నారు. ఆమె ‘ది బ్లఫ్’లో కార్ల్ అర్బన్‌తో కలిసి పని చేస్తోంది. ఈ చిత్రం ప్రైమ్ వీడియోలో ప్రసారం కానుంది. ది బ్లఫ్ చిత్రానికి ఫ్రాంక్ ఇ. ఫ్లవర్స్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా %వి%120 మిలియన్లకు పైగా వసూలు చేసిన హిట్ చిత్రం బాబ్ మార్లే : వన్ లవ్‌కు సహ–రచయితగా అతను పాపులర్ అయ్యాడు.

## మనస్థాపంతో విషం తాగపోయిన రష్మీ..

బుల్లితెర అందాల బ్యూటీ రష్మీ గౌతమ్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. తెలుగు మాట్లాడడం అంత రాకపోయిన కూడా క్యూట్ క్యూట్ మాటలతో తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గరైంది.జబర్ధస్త్ షోతోనే రష్మీకి మంచి గుర్తింపు దక్కింది. కొన్నాళ్లుగా రష్మీ ఎక్స్ ట్రా జబర్ధస్త్ షోకి హెూస్ట్‌గా ఉండేది. అయితే ఇప్పుడు ఎక్స్‌ట్రా జబర్ధస్త్ తీసేసిన జబర్ధస్త్ షోని రన్ చేస్తున్నారు. ఈ షోకి రష్మీనే హెూస్ట్‌గా ఉంటుంది. గురు, శుక్రకి బదులు, శుక్రవారం, శనివారం టెలికాస్ట్ చేస్తున్నారు. ఇక ఈ షోకి కృష్ణ భగవాన్, ఖుష్బూ జడ్జిలుగా ఉన్నారు. అయితే ఇప్పుడు రెండు షోలకు రష్మినే యాంకర్‌గా వ్యవహరిస్తుంది. అంతేకాదు తన ఫన్ యాంగిల్‌ని కూడా పెంచారు.తాజాగా ప్రోమో విడుదల కాగా, అందులో నూకరాజు చీపురు పట్టుకుని వచ్చి రష్మిని పలకరించారు. ఏంటీ రష్మి ఎలా ఉన్నావ్ అని అడిగాడు. దీంతో నేను బాగానే ఉన్నాలే గానీ, ఏంటి కామెడీ ఉంటుందా? అని అడిగింది. దానికి ఏంటో అంటూ వినపడనట్టుగా రియాక్ట్ అయ్యాడు నూకరాజు. రెండు సార్లు అడిగినా అలానే రియాక్ట్ అయ్యాడు. దీంతో నూకరాజుకి బంపర్ ఆఫర్ ఇచ్చింది రష్మి. ఆయనకు సరిగ్గా వినపడనట్టుగా యాక్ట్ చేస్తున్న నేపథ్యంలో సరే రా ముద్దుపెడతా అంటూ బంపర్ ఆఫర్ ఇచ్చింది. దెబ్బకి మనోడు ఆనందంతో రెచ్చిపోయాడు. ఆ వస్తున్నా అంటే ఆలస్యం లేకుండా పరిగెత్తుకుంటూ ఆమె వద్దకు వెళ్లే ప్రయత్నం చేశాడు. దీంతో పెద్ద ట్విస్ట్ ఇచ్చింది రష్మి. చెప్పుతీసుకొని కొడతా అంటూ బెదిరించింది. దెబ్బకి ఎంత ఫాస్ట్ గా వెళ్లాడో, అంతే వేగంగా బ్యాక్ అయ్యాడు నూకరాజు.ఇది అందరికి నవ్వులు పూయించింది. ఇక ‘జబర్దస్త్’లో టీములను రెండుగా విడగొట్టారు. ఆ రెండు



వర్గాల మధ్య బెట్ పెడుతున్నారు. ‘మా పది వేలు పోయినందుకు మేం ఫీల్ కావడం లేదు. ఈ రోజుతో బెట్ ఆపేద్దాం’ అని బుల్లెట్ భాస్కర్ అన్నాడు. ‘ఏం భయపడ్డవా?’ అని ఆటో రామ్ ప్రసాద్ అడిగాడు. ‘9, 9 మార్కులు తెచ్చుకున్న నేను ఐదు వేలు పోగొట్టుకోవడం ఏమిటి? 5, 5మార్కులు తెచ్చుకున్న ఆయన (రాకెట్ రాఘవను ఉద్దేశిస్తూ) ఐదు వేలు గెలుచుకోవడం ఏమిటి?’ అన్నాడు. బుల్లెట్ భాస్కర్ చెప్పిన తర్వాత ”ఇప్పటి వరకు ఒక లెక్క ఇప్పట్నించీ ఒక లెక్క. ఇంతకు ముందు గెలవడం కాదు, ఇప్పుడు గెలిచి చూపించండి’ అని కెవ్వు కార్తీక్. ఆ వెంటనే ‘నువ్వు ఎంతైనా పోటీ పడు. విజయం మాదే” అని నారా చంద్రబాబు నాయుడు తరహాలో ‘వి’ సింబల్ చూపించాడు ఆటో రామ్ ప్రసాద్. ఆ తర్వాత ‘మనల్ని ఎవడ్రా ఆపేది’ అని పవన్ చెప్పిన డైలాగ్ వినిపించడంతో ఒక్కసారిగా కేకలు వినిపించాయి.

## శ్రీ లీల ఇలా చేస్తుంది అని కలలో కూడా ఊహించలేదుగా..మండిపడుతున్న ఫ్యాన్స్..!



వయసులో డబల్ వ్యత్యాసం ఉన్నా సరే పెద్దగా పట్టించుకోకుండా శ్రీ లీల పేరు నే జపిస్తున్నారు మన టాలీవుడ్ హీరోలు.అయితే రీసెంట్గా శ్రీ లీల కొన్ని ఫొటోస్ షేర్ చేసుకుంది. సోషల్ మీడియాలో ఈ మధ్యకాలంలో బాగా హైపర్ ఆక్టివ్ గా మారిపోయిన శ్రీ లీల ఏకంగా తన బాత్రూం ఫొటోస్ తో షేర్ చేయడం హైలెట్గా మారింది . ఎప్పుడు కూడా చాలా ట్రెండీ ట్రెండీగా కనిపించే శ్రీలీల ఈసారి టూ హాట్ సెక్సీగా ఫోటో షూట్ చేసింది . బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో భారీ భారీ అందాలను బుల్లి గౌనులో బంధించడానికి ట్రై చేసింది . అయితే అవి దాగకుండా బయటకు వచ్చేస్తున్నాయి.ఆ ఫొటోస్ సోషల్ మీడియాలో షేర్ చేసి కుర్రాళ్లకు నిద్ర పట్టనీకుండా చేస్తుంది ఈ అందాల ముద్దుగుమ్మ కన్నడ బ్యూటీ శ్రీ లీల . ప్రజెంట్ శ్రీలీల షేర్ చేసుకున్న ఫొటోస్ కుర్రాళ్ళను బాగా టెంప్ట్ చేస్తున్నాయి .రకరకాలుగా ఆమెపై కామెంట్స్ చేస్తున్నారు.

శ్రీ లీల ..శ్రీ లీల.. శ్రీ లీల ..ఏ ముహూర్తాన ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిందో తెలియదు కానీ ..అప్పటినుంచి ఇది ఓ వైరస్ ల పాకేస్తుంది . ఈ పేరు వింటే కుర్రాళ్ల నరాలు జివ్వు మంటాయి.అంతేకాదు స్టార్ హీరో సైతం అమ్మడి అందానికి అమ్మడి పర్ఫామెన్స్ కి ఫిదా అయిపోతున్నారు . బడాబడా స్టార్ హీరోయిన్స్ కి దక్కని చాన్సులను ఈ ముద్దుగుమ్మకు ఇచ్చేస్తున్నారు .

గుంటూరు కారం సినిమా తర్వాత హ్యూజ్ ట్రోలింగ్ ఎదుర్కొన్న శ్రీ లీల ఇప్పుడిప్పుడే మళ్ళీ అవకాశాలు దక్కించుకుంటుంది . నితిన్ నటిస్తున్న రాబిన్ హుడ్ సినిమాలో హీరోయిన్ శ్రీలీలనే.. అలాగే రవితేజ నటిస్తున్న తన 75వ సినిమాలో కూడా హీరోయిన్గా నటిస్తుంది శ్రీ లీల..!!